ప్రజాశక్తి

బుధవారం 1 మే 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సుందరయ్య నీలాంటి నేతలేరయ్య..!

○నేటి పరిస్థితులు ఒక్కసారి చూడయ్య ..

○నేడు111వ జయంతి

○అంతర్జాతీయ కార్మికదినోత్సవం మేడే

సుందరయ్య ఇది పేరు కాదు... దశాబ్దాలు రాజకీయ వ్యవస్థ దిక్సూచీ...నేటి రాజకీయాల్లో సుందరయ్య లాంటి నేతలు కనిపించడం లేదు..ఒక్కరన్నా ఉంటారా? మళ్లీ వస్తారా..? ప్రస్తుత రాజకీయాల్లో సుందరయ్య పేరు అనుకోని నేతలుండరు. రాజకీ యాలంటే ప్రజలకు సేవచేయడం, కష్టమొచ్చినప్పుడు వారి పక్కన నిలబడడం, వారి కోసం పోరాటం చేయడం, ఇది ఒకప్పటి మాట. ఇప్పుడు రాజకీయాలకు అర్థం మారిపో యింది. డబ్బు ఎంత ఎక్కువుంటే వారే బడా నేత, జనానికి తాయిలాలు ఎవరు ఎక్కువ ఇస్తారో వారే విజేత అన్నట్లుగా మారిపోయింది. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలు జరుగుతోన్న వేళ రాజకీయ నేత ఎలా ఉండాలోననే విషయంలో పుచ్చలపల్లి సుందరయ్యను గురించి మాట్లాడుకోవడం , గుర్తించు కోవడం సముచితం.. 1913 మే 1న విడవ లూరు మండలం అలగానిపాడులో ఉదయిం చిన ఎర్రసూర్యుడు...1985 మే 19న అస్త మించారు. ఒక సాధారణ వ్యక్తిగా వచ్చి ప్రపం చానికి మార్గదర్శిగా మారి మనల్ని వదిలి వెళ్లిన భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య ఆయన 111వ జయంతి నేడు. సుందరయ్య లాంటి వ్యక్తిని బూతద్దం కాదు.. శాటి లైట్‌తో దేశ మం తా వెతికినా కని పించరు..

పుచ్చలపల్లి సుందరయ్య

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పుచ్చలపల్లి సుందర య్య ఇది పేరు కాదు... కోట్లాదిమందికి విప్లవ స్ఫూర్తి.. చివరి రక్తపు బొట్టు వరకు ఎర్రజెం డాను దేశవ్యాపితంగా రెపరెప లాడించిన మన సింహపురి ముద్దుబిడ్డ. భరతమాత ప్రియ పుత్రులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నిరాడంబరతకు ఆయన నిలువుటద్దం..నిత్య అధ్యయన శీలి. క్రమశిక్షణకు పెట్టింది పేరు.. అపార విజ్ఞానవంతుడు.. తెల్లటి పైజామాలో గొంగళిపైన కప్పుకొని నిర్మలంగా కనించే విప్లవమూర్తి. విడవ లూరు మండలం, అలగాని పాడు గ్రామ ంలో పుచ్చల పల్లి శేషమ్మ, వెంకట రామి రెడ్డి దంపతులకు 1913 మే 1న భూస్వామ్య కుటుం బంలో జన్మించారు. బాల్యం నుంచే అభ్యుదయ భావాలున్నాయి. అమీర్ హైదర్‌ఖాన్ ప్రోత్సాహం, స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమం

▶ 2లో

పోలింగ్‌కు ఓటర్లు సహకరించాలి

◆కేంద్రాల వద్ద సదుపాయాలు కల్పించాం

◆రేపటి నుంచి ఇంటింటికి స్లిప్పులు

◆జిల్లా ఎన్నికల అధికారి హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేస్తుందని, ఎండలను దృష్టిలో పెట్టుకొని సదుపాయాలు కల్పిస్తున్నామని జిల్లా ఎన్నికల అదికారి హరినారాయణన్ తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో సోమ వారంతో నామినేషన్ ఉప సంహరణ జరిగిందన్నారు. నెల్లూరు పార్లమెంటుకు 14 మంది, అసెంబ్లీ నియోజకవర్గాలకు 115 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారని తెలిపారు.

▶ 2లో

మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్

నేడు ఇండియా బ్లాక్ రోడ్‌షో

'విఎస్ఆర్' రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇండియా బ్లాక్ అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రోడ్‌షో నిర్వహించనున్నారు. నేడు సాయంత్రం 4 గంటలకు శెట్టిగుంటరోడ్ నుంచి ఆత్మకూరు బస్టాండ్, సుందరయ్య బొమ్మ, మీదుగా ములుమూడి బస్టాండ్ వరకు రోడ్ షో నిర్వహిస్తారు. ఇండియా బ్లాక్ కాంగ్రెస్ అభ్యర్థి కె.రాజు, నగర సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ పాల్గొంటారు. రోడ్‌షో విజయవంతం చేయాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పిలుపు నిచ్చారు.

వి శ్రీనివాసరావు ,
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

వడదెబ్బకు ఆటోడ్రైవర్ మృతి ▶ 2లో

అక్రమ రవాణాపై నిఘా పెంచాలి ▶ 8లో

ప్రజలకు సేవ చేయడానికే వచ్చా.. ▶ 7లో

పోలింగ్‌కు ఓటర్లు సహకరించాలి

మొదటి పేజీ తరువాయి

129 అభ్యర్థులు వివిధ పార్టీలు, ఇండిపెండెంట్‌లు పోటీలో ఉన్నారన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మాత్రమే ఇండిపెండెంట్‌లను గ్లాస్ గుర్తు కేటాయించడం జరిగిందని తెలిపారు. రేపటి నుంచి ఓటర్ స్లిప్పులు అందిస్తామన్నారు. 13న పోలింగ్ తేదీ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటలలోగా పోలింగ్ నిర్వహిస్తామని, సాయంత్రం 6 గంటల తర్వాత క్యూలైన్లలో ఉన్న ప్రతిఒక్కరికీ ఓటుహక్కు కల్పిస్తామని చెప్పారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని ఇసి ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకునేందుకు ప్రభుత్వం మే 13న లేబర్ హాలిడేగా ప్రకటించినట్లు చెప్పారు. ప్రజాప్రాతినిథ్య చట్టం 126సెక్షన్ ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు మే 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారాలకు అనుమతి ఉంటుందని అభ్యర్థులకు సూచించారు.పోలింగ్‌కు 48 గంటల ముందు అన్ని హోటళ్లు, లాడ్జీలను తనిఖీలు చేపడతామని, జిల్లా బయట ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతిఒక్కరూ జిల్లాను విడిచి వెళ్లాలని, ఈ మేరకు రాజకీయ పార్టీల అభ్యర్థులందరూ సహకరించాలని కోరారు. మద్యం విక్రయించరాదని, బార్లు, మూసివేయనున్నట్లు చెప్పారు. భారత ఎన్నికల సంఘం ఇచ్చిన ఎపిక్ కార్డుతో పాటు ఆధార్, ఉపాధిహామీ జాబ్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు, పాస్‌పోర్ట్, పింఛన్ ధ్రువపత్రం, సర్వీసు ఐడెండిటి కార్డు మొదలైన 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటుహక్కును వినియోగించుకునే వెసులుబాటు ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. ఈమేరకు ప్రతిఒక్కరూ ఓటరు స్లిప్పుతో పాటు గుర్తింపు కార్డు తీసుకొచ్చి ఓటుహక్కు వినియోగించు కోవాలన్నారు. సుమారు 20వేల మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునేలా ప్రక్రియ కొనసాగుతుందన్నారు.. ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మే నెల 5 నుంచి 7వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పార్లమెంటుకు, అసెంబ్లీకు రెండు ఓట్లు వేసేలా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. 229 మంది అత్యవసర విభాగాల్లో పనిచేస్తున్న వారు మాత్రం వారికి కేటాయించిన రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో మే నెల 7వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 5 గంటలవరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు 1712మందికి ఫామ్12డి అందించామని, వీరు మే నెల 3 నుంచి 5వ తేదీ వరకు ఒకసారి, 8 నుంచి 10వ తేదీ వరకు రెండువిడతల్లో ఇంటివద్దనే పార్లమెంటు, అసెంబ్లీకి రెండు ఓట్లు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. సీజ్‌చేసిన నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఆధ్వర్యంలో తగిన ఆధారాలతో పరిశీలించి రూ.10లక్షల లోపు అయితే తిరిగి అందిస్తున్నామని, రూ.10లక్షలకు పైబడితే ఇన్‌కంటాక్స్ అధికారులు విచారణలో ధ్రువీకరణ అయితే అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఎస్‌పి ఆరీఫ్ హాఫీజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాపితంగా రూ. 2.51 కోట్ల నగదు సీజ్ చేశామన్నారు. డిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్, 4 తమిళనాడు స్పెషల్ ఆర్మ్‌డ్ ఫోర్స్ బృందాలతో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.

సుందరయ్య..నీలాంటి నేతలేరయ్య..!

మొదటి పేజీ తరువాయి

వైపు అడుగులేశారు. తన తుది శ్వాసవరకు పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం పోరాడారు. విశాలాంధ్రలో ప్రజా రాజ్యం రావాలని సుందరయ్య ఆశించారు. విశాలాంధ్ర ఏర్పాటు జరిగింది. ప్రజారాజ్యం రాలేదు. సుందరయ్య కలలుకన్న విశాలాంధ్ర ఇప్పుడు రెండు ముక్కలైంది. ప్రజలు జీవన పరిస్థితులు మారిపోయాయి.

స్వగ్రామం నుంచే ఉద్యమం...!

సుందరయ్య తన స్వగ్రామం నుంచే ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. 15 సంవత్సరాల పసిప్రాయంలో ప్రజల కోసం పెద్దలను ఎదిరించి నిలిచారు. వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించారు.అక్కడ నుంచే ఉద్యమం ప్రారంభించారు. వ్యవసాయ కూలీలకు న్యాయమైన కూలీలు అంది ంచేందుకు అయన పునాది వేశారు. 1936లో గ్రామంలో కూలీ సంరక్షణ సంఘం ఏర్పాటు చేశారు. దానిని రాష్ట్ర వ్యాపితంగా విస్తరించి వ్యవసాయ కార్మిక సంఘం నిర్మించారు. ఆ సంఘం ఇప్పుడు దేశవ్యాపితంగా వ్యవసాయ కార్మికులకు అండగా అతి పెద్ద సంఘంగా ఏర్పడింది. సుందరయ్య స్ఫూర్తితో దేశంలో అనేక కూలీ పోరాటాలు సాగుతున్నాయి. స్వామీ వివేకానంద ఉపన్యాసాలకు సుందరయ్య ఆకర్షితులయ్యారు. ఆయన సోదరులు డాక్టర్ రామ చంద్రారెడ్డి అన్నబాటలోనే నడిచారు. పేద ప్రజల పట్ల ప్రేమానురాగాలు పెంపొందించుకొని ప్రజల మనుషులుగా మారిపోయారు. సుందరయ్య రష్యా సోషలిజం- విప్లవం గురించి అధ్యయనం చేశారు. ఉత్తర భారతదేశం నుంచి దక్షణ భారత దేశానికివచ్చిన అమీర్ హైదర్‌కాన్ సుందరయ్యను ఎంతగానో ప్రోత్సహించి కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధికి బాటలు వేసేలా చేశారు. దేశం గర్వించదగ్గ నేతగా ఆయన ఎదిగారు. ఇప్పటికీ సుందరయ్య చరిత్రను రాజకీయ నేతలు అధ్యయనం చేస్తారంటే ఆయన నిబద్ధత, నిజాయతీ అర్థమవుతుంది. చిన్నపాటి పదవివస్తేనే కోట్ల రూపాయలు సంపాదించుకునే ఈ రోజుల్లో ఆయన తన ఆస్తిని సైతం పేదల కోసం ఖర్చుచేసిన త్యాగజీవి,. పార్లమెంట్‌కు సైకిల్ మీదకు వెళ్లిన ఒకే ఒక్కరు మన సుందరయ్య. ఇది ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటారు. నేటి తరం రాజకీయ నాయకులకు ఆయన స్ఫూర్తి ప్రధాత అలాంటి నేతను శాటిలైట్ వేసుకొని దేశమంతా వెతికినా ఎక్కడా కనిపించరు. అది మన సుందరయ్య నిజాయతీ, ఆ మహానుభావుడు జయంతినేడు . ఆయన జ్ఞాపకాలు మాత్రం మనపక్కనే బుజంతట్టి నిద్రలేపుతున్నాయి. ఆయన స్ఫూర్తితో పనిచేసినప్పుడు ఆయనకు మనమిచ్చే నివాళి.

విశాలాంధ్రలో ప్రజా రాజ్యం కోసం..!

సుందరయ్య విశాలాంధ్రలో ప్రజారాజ్యం రావాలి, చూడాలని పోరాటం చేశారు. 1942లో విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే పుస్తకం రచించారు. సుందరయ్య ఆశించినట్లు చెన్నయ్ నుంచి రాష్ట్రం విడిపోయి తెలంగాణ, రాయలసీమ, కోస్తా ప్రాంతాలు ఒక్కటై విశాలాంధ్ర ఏర్పడింది. ప్రజా రాజ్యం కోసం సుందరయ్య పనిచేశారు. రాష్ట్రంలోని వనరులు, అభివృద్ధిపై సమగ్ర అవగాహన కలిగిన నేత ఎవరైనా ఉన్నారంటే అప్పట్లో సుందరయ్య మాత్రమే. విశాలాంధ్ర రెండు ముక్కలైపోయింది. పాలకులు ప్రజా సంక్షేమం, అభివృద్ధి, నిజాయతీ వంటి అంశాలను పట్టించుకోకుండా పదవంటే కేవలం అధికారం కోసం అనేలా వ్యవహరిస్తున్నారు. సుందరయ్య లాంటి మహానుభావులను స్మరించుకుంటేనైనా భావితారాలకు భవిష్యత్తు ఉంటుంది. తరాలు మారినా, యుగాలు గడిచినా సుందరయ్య ముద్ర ప్రజల్లో ఎప్పటికీ పదిలంగా ఉంటుంది.

సుందరయ్య లాంటి నేతలెక్కడ..?

పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వ్యక్తులను మనం ఇప్పటి కాలంలో చూడగలమా..నీతి, నిజాయతీ, నిబద్ధత, క్రమశిక్షణ వీటికి రూపముంటే అది సుందరయ్య. తన ఆస్తిని పేదలకోసం ఇచ్చేసి, పిల్లలు పుడితే స్వార్థం వస్తుందని భావించి తన పిల్లలు లేకుండా తన పార్టీ కార్యకర్తలే పిల్లలుగా చివరి వరకు నిలిచారు. చిన్నపాటి పదవి వస్తే పెద్ద పెద్ద కార్లలో తిరిగే ఈ రోజుల్లో పార్లమెంట్ ప్రతిపక్షనేతగా ఉంది. సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లిన వ్యక్తి సుందరయ్య. రాజకీయాలంటే డబ్బు, అనే ఈ రోజుల్లో ప్రజల కోసం పనిచేయడం, తానునన్ననే భరోసా కల్పించడం ద్వార ఆయన ప్రజల మనిషిగా మిగిలిపోయారు. సుందరయ్య లాంటినేతలను మళ్లీ మనం చూస్తామో లేదో తెలీదు.

తుది శ్వాసవరకు పేదల కోసమే..

సుందరయ్య తుది శ్వాసవరకు పేదల కోసమే ఆలోచించారు. జీవించారు. ఆరోగ్యం సహకరించకపోయినా పార్టీ, ప్రజల కోసం పనిచేశారు. ఆయనకు మూడు ఆపరేషన్లు జరిగాయి. కామెర్లు కావడంతో 1953లో ఢిల్లీలో ఒకసారి ఆపరేషన్ చేశారు. పేగుల్లో పుండు ఏర్పడడంతో మళ్లీ మద్రాసులో చేశారు. మూడో సారి 1960లో రష్యాలో ఆపరేషన్ చేశారు. వైద్యులు వదిలిన చిన్న పేగు పెద్దదైంది. దాంతో అన్నం తిన్న రెండు గంటల వరకు నిద్రపోయేవారు కాదు. 1985 మే 19న మద్రాసులో అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాసవిడిచారు. నేడు ఆయన జయంతి ఆయన జ్ఞాపకాలు మాత్రం అలాగే ఉండిపోయాయి. ఆయన వదిలి వెళ్లిన బాధ్యతలు మన ముందు అలాగే ఉన్నాయి. ఆయన ఆశయసాధన కోసం పనిచేసినప్పుడు ఆ మహానుభావుడికి మనం ఇచ్చే నివాళి..

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత ఎనిమిదేళ్లుగా ప్రిన్సిపాల్ గా పనిచేయుచున్న కదిరి నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం కళాశాల సిబ్బంది, బంధ ుమిత్రుల ఆధ్వర్యంలో మంగళ వారం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఇన్‌ఛారిజ పిన్సిపల్ తొట్టెంపూడి సుబ్బారావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేస్తున్న కదిరి నాగేశ్వరరావు 1996లో అధ్యాపకుడిగా పస్థానం ప్రారంభించి 16 ఏళ్ల జూనియర్ కళాశాలలో సివిక్స్ అధ్యాపకునిగా పనిచేశారన్నారు. ఎందరిని ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దారన్నారు. 2012లో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొంది బుచ్చిరెడ్డిపాలెంలో పనిచేశారన్నారు. 2016 జులై నుంచి కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా వచ్చి ఇప్పటి వరకూ పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. కళాశాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావుకు అధ్యాపక, అధ్యాపకులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు. చివరగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల అభివద్ధిలో తనకు సహకరించిన అధ్యాపక అధ్యాపకేతర బందానికి అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి పొదిలి కళాశాల ప్రిన్సిపాల్ తారవాణి అధ్యాపక బందం బంధుమిత్రులు పాల్గొన్నారు. చివరిగా ప్రిన్సిపల్ నాగేశ్వరరావు దంపతులకు కళాశాల సిబ్బంది సన్మానం చేసే వెండి ప్లేటును బహుమతిగా అందజేశారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని 18 వ వార్డు చెందిన షేక్ గౌస్ బాషా, షేక్ ఖాదర్ బాషా, షేక్ షాహుల్ కుటుంబాల వారు వైసీపీ పార్టీని వీడి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు..నాగేశ్వరరావు వీరందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు...

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు నగర జయకష్ణ, షేక్ ఫాజిల్, షేక్ రాహుల్ పాల్గొన్నారు..

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **Kakarla Suresh Babu,** D.No.7-42, 2nd Floor, MSR Lorry Office Building, Tirumala Nagar, Vinjamuru, SPSR Nellore District, Pin Code: 524228.

Name of the Political Party : **TELUGU DESAM PARTY (TDP)**

Name of the Election : **ANDHRA PRADESH General Elections 2024**

Name of the Constituency : **123-Udayagiri Assembly Consistency**

I, **Kakarla Suresh Babu,** a candidate for the above mention election, declare for public information the following details above my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the P.S	Cr.No.& Section of Law	Date of FIR	Present Status of case
1.	Jaladanki P.S	FIR.No.30/2024 U/S171-H, 188, 283, 341 IPC, 32 PA -1861	02/04/2024	Pending

(B) Details about case of conviction for criminal offences.

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
-NA-	-NA-	-NA-	-NA-

Sd./- **(KAKARLA SURESH BABU)**
MLA CONTESTING CANDIDATE
123- UDAYAGIRI AC (AP)

వడదెబ్బకు ఆటో డ్రైవర్ మృతి

గుడ్లూరు : వడదెబ్బ దాటికి గుడ్లూరు కి చెందిన ఆటో డ్రైవర్ మానం బ్రహ్మయ్య (28) మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బంధువులు కథనం ప్రకారం తీవ్రమైన ఎండ వడగాలులో దాటికి బాధితుడు సోమవారం సాయంత్రం సొమ్మసిల్లి పడిపో యాడు. దీంతో బంధువులు హుటాహుటిన కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం డాక్టర్ల సలహా మేరకు ఒంగోలు రిమ్స్‌కి తరలించారు. పరిస్థితి విషమించటంతో బాధితున్ని గుంటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మతి చెందాడు. మతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. చిన్న వయసులోనే మతి చెందడంతో బంధువులు భార్య శోకసంద్రంలో మునిగిపోయారు.

విడవలూరులో..

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-విడవలూరు

విడవలూరు మండలం నుంచి భారీ సంఖ్యలో వైసిపి శ్రేణులు టిడిపి కండువా కప్పుకున్నారు మంగళవారం నెల్లూరు నగరం మాగుంట లే అవుట్‌లోని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో ఎటు చూసినా మండల వైసిపి నాయకులు కార్యకర్తలే టిడిపి అభ్యర్థిగా నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న విపిఆర్ ఇంట్లో వైసిపి నాయకులు టిడిపిలో చేరి ప్రశాంతమ్మకు జై కొట్టారు. విడవలూరు మండలం చౌకిచర్ల, దండిగుంట, పెద్దపాలెం గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

కావలి :కావలి రూరల్ మండలం తాళ్లపాలెం పంచాయతీ బట్లదిన్నె గ్రామానికి చెందిన కావలి సొసైటీ మాజీ డైరెక్టర్ బండ్ల వెంకట్రావు, 9వ వార్డు పంచాయతీ మెంబర్ ఉప్పాల రమణమ్మ, మాజీ వార్డు మెంబర్ ధన్యాసి ఏసోబు, అలాగే 30 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు.. మంగళవారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూటమి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) వారికి టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు

ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండి

వలేటివారిపాలెం : మే 13న జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా బ్లాక్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన సయ్యద్ గౌస్ మొహిద్దిన్, కొప్పులరాజు లను గెలిపించాలని కోరుతూ మంగళవారం వలేటివారిపాలెం మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ లో, మరియు ప్రధాన వీధుల్లోని అన్ని షాపుల్లో, ఇంటింటికి విస్తతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ సిపిఎం వలేటివారిపాలెం మండల బాధ్యులు జివిబి కుమార్, నాయకులు మిట్టనోసల సుభాను, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ ఇనాముల్ హసన్ ఉన్నారు.

ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక హోదా ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న మాజీ కలెక్టర్ కొప్పోలు రాజు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ కలెక్టర్, పార్లమెంట్ అభ్యర్థి కె.రాజు మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన అనంతరం జరిగిన ఎన్నికల్లో బిజెపి, వైసిపి, టిడిపిలు ప్రజలు తమకు ఓట్లు వేసి అధికారం కట్టబెడితే ఏపికి ప్రత్యేక హోదా తీసుకొస్తామని పార్టీల మేనిఫెస్టోల్లో ప్రకటించి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించిందని పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసిపి ,టిడిపి కూటమి నేతలు విస్తతంగా ప్రజలకు దొంగ హామీలు ఇస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణానికి సహకరిస్తామని తిరుపతి వెంకన్న సాక్షిగా ప్రమాణం చేసి నేడు ఆ మాటలను విస్మరించి తిరుగుతున్న మోడీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలు ఓటు ద్వారా మోడీ కూటమికి గుణపాఠం నేర్పాలని ప్రజలను కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాగానే ప్రత్యేక హోదా ఇస్తుందని దీనివలన రాష్ట్ర అభివృద్ధి, టాక్స్ బెనిఫిట్, కొత్త కంపెనీల రావడం వలన ఈ ప్రాంతంలో వలసలు నిరుద్యోగం తగ్గుతుందని, విభజన హామీలు, పోలవరం పూర్తి ,మహిళా సాధికారత లభిస్తుందన్నారు. ప్రజలు ఇప్పటికే రెండు పార్టీల పాలన వల్ల పది లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం ప్రత్యేక హోదా ఫైల్‌పై ఉంటుందని రాహుల్ గాంధీ వాగ్దానం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చ గలరని కోరారు. డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం త్వరలో నెల కొల్పబోతున్నామన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ అని ప్రతి ఒక్క కార్యకర్త నడుం బిగించి రాబోయే ఎలక్షన్లలో సైనికుడి లాగా పని చేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్క పోరాటానికి ,ఉద్యమానికి మిత్రపక్షమైన సిపిఎం, సిపిఐ ముందుండి ప్రజల కోసం పోరాడుతుందన్నారు. కాంగ్రెస్ కమ్యూనిస్టులని, ఇండియా బ్లాక్ బలపరిచిన సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్‌ను (సిపిఎం) గెలిపించాలని కోరారు. నెల్లూరు రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ ఫయాజ్, జిల్లాలోని మిగతా అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు ఓటు వేసి గెలిపించగలరని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,సురేష్, మోహన్, శ్రీరాములు మీడియా ఇన్‌ఛార్జ్ కె.సంజయ్ కుమార్ సుధీర్, ఏఐసీసీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చేవూరు దేవకుమార్‌రెడ్డి



కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి కొప్పుల రాజును అఖండ మెజారిటీతో గెలిపించాలని కందుకూరు రూరల్ మండలంలో కొండముడుసు పాలెం,మోపాడు ,బద్దిపూడి గ్రామాల్లో పిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఇంటింటి ప్రచారం చేశారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు.ఒక లక్ష చదువుకున్న యువతకు యువ న్యాయం,ప్రతి పేద కుటుంబానికి ఒక మహిళకు నారీ న్యాయం ఒక లక్ష రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఈ పథకాలన్నీ అమలు చేసే బాధ్యత రాహుల్ గాంధీదన్నారు. రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు కొప్పుల రాజు అన్నారు. అలాగే కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి గౌస్ మొహిద్దీన్‌ను గెలిపించాలని కోరారు. ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు దండాల కష్ణ,ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్,యూత్ కాంగ్రెస్ నాయకులు షరీఫ్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు మిరియాల పవన్ కుమార్ సునీత్ ఉన్నారు.

అక్రమ రవాణాపై నిఘా పెంచాలి

ప్రజాశక్తి-నెల్లూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు మద్యం అక్రమ రవాణాపై నిఘా పెంచాలని కలెక్టర్ ఎం. హరినారాయణన్ నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ నోడల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద విస్తతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టుల్లో సీజ్ చేసిన నగదును డిస్టిక్ గ్రీవెన్స్ కమిటీ వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికలకు కేటాయించిన అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధుల ఉత్తర్వులను వెంటనే ఇవ్వాలన్నారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బందికి అవసరమైన బస్సులను సిద్ధం చేయాలని రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఎస్. ఎస్. టి టీములకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సంబంధించి సి విజిల్ యాప్ లో వచ్చిన అన్ని ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ఎన్నికల నోడల్ ఆఫీసర్లు చందర్ ,కె. నాగమల్లేశ్వర్ రెడ్డి, శ్రీధర్, విద్యాసాగర్, రామారావు, టి. బాపిరెడ్డి,కన్నమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

కావలి :పట్టణంలోని 10,11,12 వార్డులలో మంగళవారం జరిగిన రామిరెడ్డి ఎన్నికల ప్రచార యాత్ర ఆద్యంతం జన ప్రభంజనమై సాగింది. ఎంపి అభ్యర్థిగా బరిలో దిగుతున్న విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగుతున్న రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార యాత్ర జరిగింది. భానుడు భగభగలను సైతం లెక్క చేయ కుండా తమ అభిమాన నాయకుల కోసం పట్టణ ప్రజలు ఎదురు చూసి మరి అభిమాన స్వాగతాంజలి పలికారు.

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అన్ని ప్రక్రియలను అత్యంత పారదర్శకంగా నిర్వహించి పోలింగ్ శాతం పెరిగేలా పర్యవేక్షించనున్నామని 117 – నెల్లూరు సిటీ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నితిన్ సింగ్ బదౌరి పేర్కొన్నారు. రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, నేతత్వంలో స్థానిక కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ విభాగంలో సార్వత్రిక ఎన్నికల అభ్యర్థులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి హ్యాండ్ బుక్, ఐ.డి కార్డులు, ఎలక్షన్ మెటీరియల్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను వెల్లడించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకురావాలని తన ఫోన్ నెంబరును అభ్యర్థులకు ప్రకటించారు. రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ మాట్లాడుతూ మే 2 వ తేదీ హోమ్ ఓటింగ్ ప్రక్రియను ప్రారంభిస్తున్నామని, 5వ తేదీ వరకు మొత్తం 160 మంది ఓటర్లను వారి గృహల్లోనే ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటా మన్నారు.అభ్యర్థుల సమక్షంలోనే ఈవిఎం మెషీన్ల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా చేపడుతామన్నారు. పోస్టల్ ఓటింగ్ ప్రక్రియను కూడా సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని చర్యలూ తీసుకుంటున్నా మన్నారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, పార్టీల ప్రతినిధులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అబ్జర్వర్

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి

ప్రజాశక్తి-కందుకూరు : 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చూడాలనే ఏకైక లక్ష్యంతో కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పనిచేస్తానని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి , మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం తెలిపారు. ఎన్‌డిఎ బలపరిచిన నెల్లూరు పార్లమెంటు ఎంపి అభ్యర్థికి కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటువేసి , వేయించి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కందుకూరు మండలం పందలపాడు, నరిశెట్టి వారిపాలెం గ్రామాల ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , నరిశెట్టివారిపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పాళ్ళ శ్రీనివాసరావు , పందలపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి , నరిశెట్టివారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కామని రాఘవ , బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం 3, 4 వార్డులలో కందుకూరు టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. మూడో వార్డు ఉప్పుచెరువు, రాజరాజేశ్వరి గుడి ఏరియా, ఉదయం నాలుగో వార్డు సాయిబాబా గుడి ప్రాంతాల్లో ఇళ్ల, దుకాణాలకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలపించాలని కోరారు.

తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో..

కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ తెలుగు ప్రొపెషనల్ రింగ్ ఆధ్వర్యంలో మండలంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వింగ్ నియోజకవర్గ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక ఆధ్వర్యంలో గుడ్లూరు ఎస్‌టి కాలనీ, ఏలూరుపాడు ఎస్‌సి కాలనీ, చేవూరు, పోట్లూరు గ్రామాల్లో ప్రచారం చేశారు.

గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

I.A.No.168 / 2020
A.S.No. /2020

బుడిగి శ్రీనివాసులు – పిటిషనర్ / అప్పిలెంట్
Vs
వడ్లమూడి మాధవి – రెస్పాండెంట్ / రెస్పాండెంట్

నోటీసు

వడ్లమూడి మాధవి, భర్త మురళీ ప్రకాష్,
రవీంద్రనగర్, నెల్లూరు సిటీ,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరున పిటిషనర్ / అప్పిలెంట్ అప్పిలు దాఖలు చేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే03-05-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

బి.బాలప్రదీప్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.ఎం.,
పిటిషనర్ / అప్పిలెంట్ తరపు న్యాయవాది,
గూడూరు. సెల్: **9010340451**

కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో నిర్వహించిన పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన 100 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. వారందరికీ ప్రచార రథంపై తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సేవకులైన ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మంగళవారం జలదంకి మండలంలోని తిమ్మసముద్రం, కేశవరం, చింతలపాలెం గట్టుపల్లి ,రామవరప్పాడు గ్రామాలలో కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, పార్లమెంటు ఉపాధ్యక్షులు ఒంటేరు జై చంద్రరెడ్డి, నియోజకవర్గ మహిళా జనరల్ సెక్రెటరీ పచ్చ మనీషా చౌదరి, పచ్చ పెంచలనాయుడు, ఎంపీపీ జి వెంకటరమణయ్య, ఐటిడిపి యోగూరి రఘు, కంచర్ల వినోద్ నాయుడు, తలపనేని మధుసూదన్ రావు, నియోజకవర్గం ఎస్‌సిసెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరు సుధీర్‌బాబు, గద్ద బ్రహ్మయ్య, గద్దగుంట చిన్నబయ్య, గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు, ఉన్నం రవి, కొల్లా రాధాకృష్ణ, మునగాల తిరుమలరెడ్డి, మందపల్లి మాల్యాద్రి, మందపల్లి మదన్, జాజుల శివరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాకర్ల సురేష్

మేడే శుభాకాంక్షలు
ప్రపంచకార్మికులారా ఏకంకండి..
పోరాడితే పోయేదేమీలేదు..
బానిస సంకెళ్ళు తప్ప..
జయించడానికి ప్రపంచం ఉంది..
కార్మికులకు, కర్షకులకు
మేడే శుభాకాంక్షలు
దక్షిణ భారత కమ్యునిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య కు విప్లవ జోహార్లు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI (M)
నెల్లూరు రూరల్ మండల కమిటీ

మేడే
శుభాకాంక్షలు..
అందరికీ పౌష్టికాహారం..
అదే అంగన్‌వాడీల లక్ష్యం..
కందుకూరు ప్రాజెక్టు పరిధిలోని చిన్నారులకు,
తల్లిదండ్రులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు
అధికారులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలతో...
హేనాసుజన
ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐసిడిఎస్
అంగన్‌వాడీ వర్కర్స్
సహాయకులు మరియు సిబ్బంది
ఐసిడిఎస్, వలేటివారిపాలెం మండలం

కార్మికుల కష్టానికి ఫలితం దక్కిన రోజు..
ప్రపంచ కార్మికులలో స్ఫూర్తిని రగిలించిన రోజు..
కార్మికుల పండుగరోజు...
"మేడే" శుభాకాంక్షలు
ఆశయాలను పరిమితం చేసుకోకూడదు.. ఉన్నత లక్ష్యాల సాధనకు అంకితభావం కావాలి. - కా॥ పుచ్చలపల్లి సుందరయ్య గారు
నెల్లూరు టౌన్ పండ్ల మార్కెట్ లోడింగ్
మరియు అన్ లోడింగ్ వర్కర్స్ యూనియన్
సి.ఐ.టి.యు. అనుబంధ సంస్థ – రి.నెం.2218,
చిన్నబజార్, నెల్లూరు.

మేడే శుభాకాంక్షలు
MAY day
VOTE FOR CPM
ప్రపంచకార్మికులారా ఏకంకండి..పోరాడితే పోయేదేమీలేదు..
బానిస సంకెళ్ళు తప్ప.. జయించడానికే ప్రపంచం ఉంది..
కార్మికులకు, కర్షకులకు మేడే శుభాకాంక్షలు
చల్లనయ్య మన సుందరయ్యకు విప్లవ జోహార్లు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI (M)
11 వ డివిజన్ శాఖ మరియు ప్రజా సంఘాలు, నెల్లూరు సిటీ.

మేడే శుభాకాంక్షలు
ప్రపంచకార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీలేదు..
బానిస సంకెళ్ళు తప్ప.. జయించడానికే ప్రపంచం ఉంది..
INTERNATIONAL LABOUR DAY
కార్మికులకు, కర్షకులకు మేడే శుభాకాంక్షలు
ప్రొ॥ SU. మోహన్ సెల్: 90003 69546
శృతి టైలర్
హ్యాండ్ ఎంబ్రాయిడింగ్,మగ్గం వర్క్ చేయబడును.
KK Bloujes Show Room, దగ్గర, వినాయకుని గుడి ప్రక్కన, నెల్లూరు.

మేడే
శుభాకాంక్షలు
VOTE FOR CPM
ప్రపంచకార్మికులారా ఏకంకండి..
పోరాడితే పోయేదేమీలేదు..
బానిస సంకెళ్ళు తప్ప..జయించడానికే ప్రపంచం ఉంది..
కార్మికులకు, కర్షకులకు
మేడే శుభాకాంక్షలు
చల్లనయ్య మన సుందరయ్యకు విప్లవ జోహార్లు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI (M)
15 వ డివిజన్ శాఖ మరియు ప్రజా సంఘాలు, నెల్లూరు సిటీ.

శ్రీ వెంకటరమణ
ఆర్కేడ్
ఎ.టి.అగ్రహారం, ట్రంక్ రోడ్డు - నెల్లూరు - 524001.
మా ఖాతాదారులకు మిత్రులకు
ప్రజలకు మరియు కార్మిక సోదరులకు
మేడే శుభాకాంక్షలు
సేల్స్ & సర్వీస్
గిఫ్ట్ ఆర్టికల్స్
మా ప్రత్యేకత
సెల్: 9393779934, 9393571663
సర్వీస్: 9441649147

మేడే శుభాకాంక్షలు
ధనమై.. ఇంధనమై..
దేశప్రగతి నావను
నడిపిస్తున్న శ్రామిక జనావళికి
ప్రపంచ కార్మికుల దినోత్సవం
మేడే శుభాకాంక్షలు
నిరంతరం ప్రజా సమస్యలపట్ల పనిచేస్తూ..
సుందరయ్య బాటలో నడుస్తున్న
16వ డివిజన్ శాఖ
ఆశయాలను పరిమితం చేసుకోకూడదు..
ఉన్నత లక్ష్యాల సాధనకు అంకితభావం కావలి.
- కా॥ పుచ్చలపల్లి సుందరయ్య గారు
భారత కమ్యూనిస్టు పార్టీ [మార్క్సిస్టు]
CPI(M)
16వ డివిజన్ శాఖ మరియు ప్రజాసంఘాలు, నెల్లూరు సిటి

మేడే శుభాకాంక్షలు
HAPPY MAY DAY
కార్మికులకు, కర్షకులకు
మరియు మండల ప్రజలకు
ప్రపంచ కార్మికుల దినోత్సవ
మేడే శుభాకాంక్షలు
దళవాయి మహేష్
జూనియర్ లెక్చరర్, ఎకనామిక్స్, రాపూరు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
బుధవారం 1 మే 2024

కాంగ్రెస్ ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గంలో మంగళవారం తానికొండ దామోదరరావు నాయకత్వంలో షుమారు 60మందితో జగన్నాథరావుపేట డోర్ టు డోర్ కాంగ్రెస్ ప్రచారం ముమ్మరంగా సాగింది. ప్రతి ఇంటిలో పార్లమెంటు అభ్యర్థి కొప్పుల రాజు, అసెంబ్లీ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి గెలిపించాలని కరపత్రాలందజేశారు. జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేము అశోక్, నాగరాజు, తెలంగాణ పిసిసిమెంబర్ డాక్టర్ సిహెచ్.చిరంజీవి, యుగంధర్, విజయకుమార్, బాలయ్య, అడ్వకేట్ షేక్ రంతున్నీసా బేగం, ఖలీల్ భాషా, షబ్బీర్, కళాకారులు లీలమ్మ బృందం పాల్గొన్నారు.

పింఛన్ పరేషాన్..!

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే, జూన్‌లల పింఛన్ పంపిణీ వ్యవహారంలో అయోమయం నెలకొంది. గత నెలలో సచివాలయంలో అందజేసిన ప్రభుత్వం, నేటి నుంచి రెండు నిబంధనలు ప్రవేశపెట్టింది. కొందరికి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తుండగా, మరి కొందరికి ఇంటికి వెళ్లి అందివ్వడానికి ఏర్పాట్లు చేశారు. నేడు బ్యాంక్‌కు సెలవు కావడంతో, 2,3 తేదీల్లో తీసుకునేలా చూస్తున్నారు. పింఛన్ల పంపిణీలో అనేక ఇబ్బందులు కనిపిస్తున్నాయి. ఐదో తేదీ నాటికి అందరికీ అందేలా చూస్తున్నప్పటికీ కొందరు ఆందోళనలో ఉన్నారు..

- నేడు కొందరికి బ్యాంకు ఖాతాల్లో
- 79 వేల మందికి ఇంటి వద్దకు
- అయోమయంగా పంపిణీ వ్యవహారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పింఛన్ పంపిణీ వ్యవహారంలో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. జిల్లా వ్యాపితంగా 3,15,423 మంది పింఛన్ దారులకు ప్రతి నెలా రూ 94,38,68,500 పంపిణీ చేస్తున్నారు.నాలుగేళ్ల నుంచి వలంటీర్ల ద్వార ఒకటో తేదీ ఇంటింటికి చేర్చారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో గత నెలలో సచివాలయాల్లో అందజేశారు. ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ వరకు అంతా పూర్తి చేశారు. ఈ నెల అలాగే సాగుతుందని భావించగా ప్రభుత్వం కొత్త నిబంధనలు పెట్టింది. మే, జూన్‌లకు సంబంధించి కొత్త విధానం ప్రవేశపెట్టారు. నేడు 2,35,689 మందికి రూ.70.70 కోట్లు నగదును వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నారు. మరో 79,734 మందికి రూ.23.76 కోట్లు ఇంటికి వెళ్లి అందివ్వనున్నారు. బ్యాంక్ ఖాతా ఉన్న వారికి డిబిటి పద్ధతి ద్వార చెల్లిస్తారు. ఒకటో తేదీ మే డే సందర్భంగా బ్యాంక్‌లకు సెలవు ఉండడంతో రెండు, మూడు తేదీల్లో బ్యాంకుల్లో తీసుకునే అవకాశం ఉంది.కొందరికి బ్యాంక్ ఖాతా లేకుండా ఉంది.మూడు నెలలు వరుసుగా బ్యాంక్ లావాదేవీలు జరపకపోతే ఖాతాలు నిలిచేపోయే అవకాశం ఉంది. కొన్ని సీతారామపురం, తదితర ప్రాంతాల్లో బ్యాంకులు తగినట్లు లేవు. ఒకేసారి పింఛన్ దారులు బ్యాంకులకు వెళితే ఇచ్చే పరిస్థితి ఉంది. తీవ్రమైన ఎండలు ఉండడంతో మంచినీరు వసతి కల్పించాలని డిఆర్‌డిఎ అధికారులు బ్యాంకర్లను కోరారు. ఎంత వరకు అమలు చేస్తారో చూడాలి. ఒక వేళ బ్యాంక్ ఖాతా సరిగా లేక నగదు జమ కాకపోతే ఐదో తేదీలోపు వారి ఇంటికి వెళ్లి ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ విషయంపై డిఆర్‌డిఎ అధికారులకు కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాలు జారీ చేశారు. బ్యాంకులకు నగదు వెల్లడం, పంపిణీ విషయాలపై జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. జిల్లా వ్యాపితంగా 79 వేల మందికి నేడు ఇంటికి వెళ్లి పింఛన్ ఇవ్వనున్నారు. వికలాంగులు, కదలలేని స్థితిలో ఉన్నవారు. ఆరోగ్య పింఛన్ దారులు, సైనిక సంక్షేమ పింఛన్ దారులకు సచివాలయ సిబ్బంది ద్వార ఇంటికి నగదు చేరేలా చూస్తున్నారు. బ్యాంక్‌లో నగదు జమ కాకపోయినా తరువాత ఇంటికి వెళ్లి అందిస్తారు. పింఛన్ కోసం గ్రామ సచివాలయం , ఏ ప్రభుత్వ ఆఫీసుకు వెళ్లవద్దని వారికే బ్యాంకు లేదా ఇంటికి చేరేలా చర్యలు తీసుకున్నామని డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి తెలిపారు. బ్యాంకుల ద్వార నగదు తీసుకోడానికి అనేక ఇబ్బందులు కనిపిస్తున్నాయి. పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

ఇండియా బ్లాక్ అభ్యర్థులను ఆదరించండి

- తమిళనాడు కాంగ్రెస్ నాయకులు సతీష్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి నిత్యం ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రజాసమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించే అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓటర్లు ఆదరించాలని తమిళనాడు ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్‌కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం నెల్లూరు నగరంలోని భగత్‌సింగ్ కాలనీ, గాంధీగిరిజన కాలనీ ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా తమిళనాడు ప్రాంతం నుంచి నగరానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్‌కుమార్ సిపిఎం నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో వలస కార్మికులకు భోజన వసతి కల్పించడమే కాకుండా ఈ ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి సిపిఎం కార్యకర్తలే అన్నారు. అంతే కాకుండా వరదలు సంభవించిన సమయంలో ఈ ప్రాంతం ముంపునకు గురైన సందర్భంలో పాలనలో ఉన్న ప్రభుత్వం కంటే ముందుగా స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడేది సిపిఎం కార్యకర్తలే అన్నారు. అటువంటి పార్టీకి చెందిన అభ్యర్థి నగర అసెంబ్లీ స్థానానికి ఎంఎల్‌ఎగా పోటీ చేస్తున్నారని, ఆయన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం, అదే విధంగా పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పోలు రాజు గుర్తు హస్తం గుర్తులపై ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇండియా బ్లాక్ సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ మాట్లాడుతూ భగత్‌సింగ్ కాలనీ రూపకల్పన, ఈ ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వం పంపిణీ చేయడంలో సిపిఎం కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన (విద్యుత్తు సౌకర్యం,తాగునీటి సరఫరా) ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల సమస్యలను తమ సొంత సమస్యలుగా సిపిఎం భావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించా మన్నారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడం కారణంగా విద్యకోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కరించడంలో సిపిఎం కీలకపాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, మూలం ప్రసాద్, కత్తి పద్మ, ఎం.వి.రమణ, ప్రజానాట్యమండలి కళాకారులు, మైనార్టీ నాయకులు,ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న సిటీ అభ్యర్థి మూలం రమేష్

సంతపేటలో చేతివృత్తిదారుల ఆధ్వర్యంలో..

కార్యక్రమంలో రజకవృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేరేళ్ల శ్రీనివాసులు, రేకుల గుంట అంకయ్య, కోడూరు వెంకట కృష్ణయ్య, వడ్డెర వృత్తిదారుల రాష్ట్ర నాయకులు గుంజి దయాకర్, జిల్లా నాయకులు సి మస్తాన్ పాల్గొన్నారు. 49,50 డివిజన్లలో జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, ఆలూరు తిరుపాలు, గండవరపు శీనయ్య, పూడిపర్తి జనార్ధన్, శ్రీపతి వెంకయ్య, గుడి రవీంద్ర పాల్గొన్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని బొమ్మవరం, గోగులపల్లి, వడ్డీపాలెం గ్రామాలలో మంగళవారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఆత్మకూరు నియోజవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి బాబు అమలు చేసే పథకాలు గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు యువత ప్రతినిధి గూడూరు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గోగులపల్లి గ్రామంలో తెలుగు యువత నాయకులు పసుపులేటి రాజేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి బిఎల్ఎ తోట పరమేశ్వరులు, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, గణేష్, పెంచలయ్య, శివచంద్ర, జనసేన నాయకులు నరసింహ, బద్దల శివరాజు, బొమ్మ వరం టిడిపి నాయకులు కలవాయి శ్రీనివాసులు రెడ్డి, వార్డ్ మెంబర్లు పార్లపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, కలవాయి చిట్టిబాబు, ఉల్లి రాంబాబు, తదితరులు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఏనుగుల బావి, కోళ్లదిన్నె, ముంగమూరు, తాళ్లూరు గ్రామంలో రోడ్ షో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యుడిగా ఒక్క అవకాశాన్ని ఇస్తే బోగోలు మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రజలపైన భారం మోపి ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం నడిచిందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు వేణుగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి సుధీర్ బాబు, సీనియర్ నాయకులు ఎన్నబత్తిన వెంకటేశ్వర్లు, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి లక్కాకుల మాధవరావు, తిరుమలేష్, సుధాకర్ యాదవ్, వెంకటేశ్వర్లు రెడ్డి, దావీదు, ఆవుల సురేష్, రాయి విజయ్ యాదవ్, తోట ప్రసాద్, రవి, ధన్యాసి శ్రీధర్, ఇందుపూరు తిరుపతి రెడ్డి, ఎన్ రంగయ్య, ఎన్ భాస్కర్, అహ్మద్ భాషా, పొట్టేళ్ల హరిబాబు, నాయకులు, కార్యకర్తలున్నారు.

బోగోలులో కావ్యక్రిష్ణారెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన ఎఎస్‌పేటలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ ఖాజానాయబ్ రసూల్, దొరసానమ్మకార్ల పుణ్యక్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు రాజమోహన్ రెడ్డి భార్య ముని మంజరమ్మ, విజయసాయి రెడ్డి భార్య సునందరెడ్డి, సాయిరెడ్డి కుమార్తె నెహ్యారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గుంపర్లపాడు గ్రామ పంచాయతీకి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా పరిషత్ సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, ఎఎస్‌పేట మండల పరిషత్ సభ్యురాలు బోయిల్ల పద్మజా రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కోనసముద్రం, డీసిపల్లి, ఖాన్ సాహెబ్ పేట, రామానాయుడుపల్లి, రాంపల్లి గ్రామాలలో ప్రస్తుత ఎమ్మెల్యే, వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటువేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. సంక్షేమం, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని ప్రజలకు అందచేసిన ఘనత సిఎం జగనన్నకే దక్కుతుందన్నారు. ఎంఎల్ఎ అభ్యర్థిగా తనకు, ఎంపి అభ్యర్థిగా విజయసాయిరెడ్డి పోటీలో ఉన్నామని ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిసిపల్లి ఎంపిటిసి దొరసానమ్మ, సర్పంచ్ సుప్రజ, రామానాయుడుపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు నాయుడు, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు కొప్పోలు వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, భీమవరం సొసైటీ చైర్మన్ మాధవ రెడ్డి, మైనారిటీ జిల్లాసెక్రెటరీ షేక్ మౌలాలి, సర్పంచ్ నరసింహారావు, సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్ రామ్మోహన్, ముట్టుకుందు లక్ష్మీరెడ్డి, మేకపాటి చిన్న వెంగయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : గడపగడపలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేకపాటి కుటుంబంపై అపూర్వ ఆదరణ ఆశీర్వాదాలు వెల్లువెత్తుతున్నాయని మేకపాటి నిహారిక రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దేవలాలగడ్డ, తుపాన్ నగర్, షబ్బీర్ కాలనీ, దిలావర్‌బావి వీధుల్లో మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోడలు నిహారిక రెడ్డి విస్తృత పర్యటన చేపట్టారు. సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, కృష్ణంపల్లి సర్పంచ్ అక్కి ప్రమీల భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి పెద్ద మస్తానీ ఎస్దాని, ఉప సర్పంచ్ మూర్తుజ, మండల కోఆప్షన్ సభ్యులు సుభాని, మాజీ ఎంపిటిసి ఉప్పుటూరు హరి, వైసిపి నాయకులు గడ్డం హాజరత్తయ్య, పెంచలయ్య, మహిళలు పాల్గొన్నారు.

ఉదయగిరిలో నిహారిక రెడ్డి ప్రచారం

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-అల్లూరు

మండల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పురిణి పంచాయతీలోని సుబ్బా నాయుడు తోపు, మందిరం హరిజనవాడ (బిసి కాలనీ), పురిణి ఉత్తర హరిజనవాడ ల నుండి దాదాపు 120 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరారు. వారికి నెల్లూరు పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు బీద గిరిధర్, పార్లమెంట్ కోశాధికారి పలగాటి శ్రీనివాసులు రెడ్డి, ఎంపి కార్యాలయ పరిశీలకులు వేమిరెడ్డి కోటారెడ్డిలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గండవరం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 100 కుటుంబాలు, లేటి మల్లికార్జున ఆధ్వర్యంలో 20 కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి అంబటి రాజేంద్ర, పురిణి గ్రామ నాయకులు మర్రిబోయిన సురేంద్ర, నెట్టాంబాకు పోలయ్య, షేక్ కాలేషా, ఎల్లు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలో 1983లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధుల్లో చేరి 41 సంవత్సరాల పాటు పని చేశానని సంజీవ్‌నగర్ ప్రధానోపాధ్యాయులు పాపిశెట్టి నరసింహులు పేర్కొన్నారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక నేషనల్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఉపాధ్యాయుని పదవీ విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ప్రారంభం నుంచి తనకు సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. మండల విద్యాధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉద్యోగ విరమణ పొందిన పాపిశెట్టి నరసింహులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తామన్నారు. అనంతరం జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ చైర్మన్ మెటుకూరు ధనుంజయ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు బట్రెడ్డి జనార్ధన్ రెడ్డి, రవీంద్రారెడ్డి, టిడిపి నాయకులు మెటుకూరు కృష్ణారెడ్డి, మెటుకూరు మనోజ్ రెడ్డి, రాష్ట్ర పిసిసి సభ్యులు వేము హరిబాబు, మండల విద్యాధికారులు ఎం బాలకృష్ణారెడ్డి, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మెటుకూరు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా పాపిశెట్టి నరసింహులును సన్మానించారు.

వైసిపి పాలనలో అభివృద్ధి

ప్రజాశక్తి-జలదంకి

సంక్షేమం, అభివృద్ధి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం జలదంకి మండలంలోని ఎల్ఆర్ అగ్రహారం, చోడవరం రామవరపాడు చిన్నక్రాక వేములపాడు గ్రామాలలో మేకపాటి విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఎల్ఆర్ అగ్రహారంలో యువనేత గుర్రం ధనుష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశారని అలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ గెలిపించుకుందామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉదయగిరి ఎంఎల్ఏగా తనను నెల్లూరు ఎంపిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, ఇస్కు మదన్మోహన్ రెడ్డి గుర్రం జగ్గయ్య నాయుడు, తిప్పారెడ్డి ఇందిరమ్మ, దేవరపల్లి రఘురాం రెడ్డి, రావి ప్రసాద్ నాయుడు, యనమల ప్రసాద్, బొబ్బల మధు, నన్నూరి ఆరోన్, బోడిమల్ల కృష్ణారెడ్డి, తమ్మినేని సతీష్ బాబు, దామెర్ల దేవదాసు, గుమ్మడి రమేష్, గద్దె శ్రీహరి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-మర్రిపాడు

మాట్లాడుతున్న మేకపాటి విక్రమ్‌రెడ్డి

మండలంలోని బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో మంగళవారం బహుజనులతో ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి కుటుంబంలో చిన్నారులు చదువుకునేందుకు వారి తల్లులను ప్రోత్సహిస్తూ అమ్మఒడిని అందించారని, అంతేకాక ప్రభుత్వ పాఠశాలలను నాడు - నేడు ద్వారా అభివృద్ధి చేశారని, దాంతో రాష్ట్రంలో చదువుకునే వారి శాతం పెరిగిందన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదని, తన తండ్రి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి చదువుల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఆయన బాగా చదువుకోవడంతో తమ కుటుంబమంతా ఉన్నతికి చేరుకుందని, మండలంలో విద్యాభివృద్ధి కోసం కూడా కృషి చేశారన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబంలో ఒక్కరూ చదువుకుంటే కుటుంబం అభివృద్ధి చెందుతుందని జగనన్న భావించారని, అందు కోసం తన ఐదేళ్ల పాలనలో విద్యపైనే రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారన్నారు. జగనన్న మేనిఫెస్టోపై ప్రజలందరికీ నమ్మకం ఉందని, మళ్లీ ఆయన ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజలంతా నమ్మకం కలిగి ఉన్నారని, సంక్షేమం రెండింతలు తప్పక అవుతుందన్నారు. గతంలో మేనిఫెస్టోలో రుణమాఫీ చేయాలని చాలా మంది చెప్పిన సందర్భంలో కూడా తాను చేయలేని హామీని ప్రజలకు ఇవ్వలేనని, చెప్పిన ప్రతిహామిని నెరవేర్చే బాధ్యత తీసుకుంటానని జగన్నన చెప్పారన్నారు. ఇలా గతంలో ఆయన ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజల్లో మేనిఫెస్టోపై నమ్మకం తీసుకు రావడంతోనే ఆయనపై ప్రజలందరికి నమ్మకం ఏర్పడిందన్నారు. గతంలో అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో చేయబోయే మంచిని చెబుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి జగనన్నను సిఎంను చేసుకునేలా ప్రజలందరినీ కోరాలని ఆయన సూచించారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఉదయగిరి : అల్లూరు మండల పరిధిలో నార్త్ ఆములూరు పంచాయతీ వైస్ సర్పంచ్ గుంజి మల్లికార్జున ఆయనతోపాటు అదే గ్రామానికి చెందిన 3వ వార్డు మెంబర్ గుంజి రమణమ్మ వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచుకున్నారు. వీరు నెల్లూరు నగరం మాగుంట లే అవుట్‌లోని జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్. తన నివాసంలో టిడిపి కండవాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికి టిడిపిలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గుంజి రుద్రయ్య, మల్లి ఖార్జున, తిరుపతి, శ్రీనయ్య, రమణయ్య, బాబు, భాస్కర్, కరుణాకర్, ప్రభాకర్, భాను, లోకేష్ తదితరులున్నారు.

పలుచోట్ల వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి

వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి గెలుపునకు వైసిపి జిల్లా కోఆప్షన్ గాజుల తాజుద్దీన్ ప్రచారం చేపట్టారు. మంగళవారం ఉదయగిరి పట్టణంలోని యూనియన్ రోడ్డు, పలు ప్రాంతాలలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను అభ్యర్థిస్తు వైసిపి ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ అందజేసి వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి మేకపాటి.రాజగోపాల్ రెడ్డికి ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దర్వేషామొహిద్దిన్, ఎన్ఎండి కరీం, ఫజులు, బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం రావులకొల్లు చెర్లో యడవల్లిలో ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి విజయసాయి రెడ్డికి మద్దతుగా జెసిఎస్ కన్వీనర్ రాజేంద్ రూరల్ వైసిపి నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ లాంటి మహమ్మారి రెండేళ్లపాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసినా.. ఎన్ని సమస్యలు వచ్చినా సాకులు చూపకుండా ఏ సంక్షేమ పథకం కూడా ఆగకుండా పేదల పక్షాన నిలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, నిరంతరం ఆత్మకూరు అభివృద్ధికి పాటుపడుతున్న విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలు ప్రమీల, సర్పంచులు సతీష్ నాయుడు, వెంకటేశ్వర్లు, బట్టేపాడు సొసైటీ చైర్మన్ రవి కుమార్‌రెడ్డి, మాజీ చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి, వైసిపి నాయకులు, రమేష్ నాయుడు, జనార్దన్ రెడ్డి, మహిళా నాయకులు భాగమ్మ, చెస్మినా, గ్రామ వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ పిన్నం రెడ్డి కోదండరామిరెడ్డి, పద్మారెడ్డి, వెంకటేశ్వర్లు, మద్దాల రమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రీకాంత్, పిల్లి హజరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైసిపి యువనేత మేకపాటి పేర్కొన్నారు. మంగళవారం ఉదయగిరి నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వైసిపి ఇంటింటి ప్రచారంలో మేకపాటి అభినవ్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఇంటికి తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మేనిఫెస్టోలో మరికొన్ని అదనంగా చేర్చిన పథకాల గురించి వివరిస్తూ వైసిపి ఎంపి అభ్యర్థి వేనంపాక విజయసాయిరెడ్డి, ఎంఎల్ఏ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలకు అత్యధిక మెజారిటీ వచ్చేలా ఓటువేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆదరించాలని ప్రజలను కోరారు. అధికారంలో లేనప్పుడు చంద్రబాబు నాయుడు వందల హామీలు ఇచ్చి అధికారం వచ్చాక ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలతో తిరస్కరించబడ్డాడని ప్రజలను ఓటు అడిగే అర్హత చంద్రబాబుకు లేదన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల తిరుపాలు, వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు మునగాల రామచంద్ర రెడ్డి, చప్పిడి తిరుపతిరెడ్డి, దుగ్గయ్య యాదవ్, సంపూర్ణ మండల వైసిపి యూత్ అధ్యక్షుడు కనుమల్లపూడి పవన్ కుమార్, నాయకులు శేఖర్ రెడ్డి, పాణ్యం చంద్రమౌళి, మద్దినేని శ్రీనివాసులు, పోరుమామిళ్ల కాశయ్య, రామ్మోహన్ రెడ్డి, పిడతల ప్రభాకర్, వెంకట రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : వైసిపిని గెలిపించుకుంటే సంక్షేమ పథకాలన్నీ పేదల ముంగిట్లోకి వస్తాయని మండల వైసిపి నాయకులు తెలిపారు. మంగళవారం మండలంలోని, పబ్బులేటిపల్లి, గుండుపల్లి పంచాయతీల పరిధిలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. వైసిపి అభ్యర్థులకు ఓటు వేసి జగనన్నను సిఎం చేసుకుంటే సంక్షేమ రాజ్యం వస్తుందని, చంద్రబాబుకు ఓటు వేస్తే రాష్ట్రం సంక్షోభంలో పడుతుందన్నారు. ఉదయగిరి నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు, మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి.అల్లూరు రాజు, వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, మాజీ ఎంపిపి అబ్రహం, వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, సర్పంచ్‌లు చప్పిడి తిరుపతి రెడ్డి, దుర్గయ్య యాదవ్, సంపూర్ణ, వైసిపి నాయకులు మద్దినేని శ్రీనివాసులు, పోరుమామిళ్ల కాశయ్య, అల్లూరురెడ్డి, ఓగూర శ్రీనివాసులు, చిన్నయ్య, జనార్దన్ రెడ్డి, వెంకట రమణమ్మ, గుర్రం సుబ్బయ్య, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపి ప్రచారం

ప్రచారంలో మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ (చేజర్ల)

రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని కూటమి ఎంఎల్ఏ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం చేజర్ల మండలంలోని నడిగడ్డ అగ్రహారంలో ఎంఎల్ఏ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నిర్వహించిన ప్రచారంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వారు ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే ఆనం రామనారాయణరెడ్డిని ఎంఎల్ఏగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ప్రదాత అన్నారు. మే 13న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆనంకు ఓటు వేసి గెలిపిస్తే మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తవుతాయని తెలిపారు. అలాగే నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజకీయాల్లోకి రాక మునుపు ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన నిస్వార్థ ప్రజాసేవకుడని, ప్రజల దాహార్తి కోసం ఎన్నో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో ముప్పాళ్ల వెంకట్ చౌదరి, గంగినేని శ్రీనివాసులు నాయుడు, మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడు, జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల, నాయబ్ రసూల్, రాచకొండ రమేష్, ముప్పాళ్ల మురళి, షేక్ జానీ, కన్నె మరకల ప్రసాద్, తిరుపతి చెన్న కృష్ణారెడ్డి తోడేటి నరేష్ పవన్ కళ్యాణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, సేవామూర్తులు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఏ అభ్యర్థి కాకర్ల సురేష్ తోనే సాధ్యమని కాకర్ల సునీల్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి మాది జెడ్‌పిచైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని శకునాలపల్లి పంచాయతీలో టిడిపి ఇంటింటా ప్రచార కార్యక్రమంలో కాకర్ల సురేష్ తమ్ముడు కాకర్ల సునీల్ మాజీ శాసనసభ్యులు ఖంభం విజయరామిరెడ్డి, మాజీ మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తేనే సంక్షేమం జరుగుతుందని కావున అందరూ తెలుగుదేశం పార్టీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, మహేష్ రెడ్డి, వెంకటనరసయ్య, శివకృష్ణ యాదవ్ మా భాషా, బాలకృష్ణ కొండల్ రావు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ 1వ వార్డు (నరసాపురం)లో గత 40యేళ్లుగా టిడిపిలో పని చేసిన పోలంరెడ్డి హజరత్ రెడ్డి మంగళవారం ఆత్మకూరు జెసిఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డిల ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లిలో ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అధికారంలోకి వచ్చి, జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగానూ, మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఎంఎల్ఏగానూ, వేణుంబాక విజయసాయిరెడ్డిని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడానికి తనవంతుగా పాటుపడతానని తెలియజేశారు.

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలో టిడిపి నుండి వైసిపిలోకి వలసలు జోరందుకున్నాయి. అందులో భాగంగా మంగళవారం సీతారామపురం మెయిన్ బజార్‌కు చెందిన టిడిపి సానుభూతిపరుడు కారంశెట్టి మహేష్ (బంగారు అంగడి) అనే టిడిపి సానుభూతిపరుడు వైసిపి యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజుల సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నారు. కారంశెట్టి మహేష్ తన వర్గానికి చెందిన సుమారు 20కుటుంబాలకు చెందిన టిడిపి సానుభూతిపరులను వైసిపిలోకి చేర్పించారు. వీరందరికీ మేకపాటి అభినవ్ రెడ్డి వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై, రాష్ట్రంలో ప్రతి పేద బడుగు బలహీన వర్గాలు జగనన్న పాలనలో సంతోషంగా ఉన్నారని అందుకోసం జగనన్నకు తోడుగా నిలబడాలనే ఉద్దేశంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరామని, రాబోయే ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయ సాయిరెడ్డి, ఎంఎల్ఏ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల తిరుపాలు, వైస్ ఎంపిపి కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు మునగాల రామచంద్ర రెడ్డి, చప్పిడి తిరుపతిరెడ్డి, దుర్గయ్య యాదవ్, సంపూర్ణ, మండల వైసిపి యూత్ అధ్యక్షుడు కనుమరులపూడి పవన్ కుమార్, వైసిపి నాయకులు పానెం చంద్రమౌళి, రామ్మోహన్ రెడ్డి, వెంకటరెడ్డి, పోరుమామిళ్ల కాశయ్య, మద్దినేని శ్రీనివాసులు, పిడతల ప్రభాకర్, మాచిరాజు వెంకటేశ్వర రాజు, కప్ప ప్రదీప్‌రాజు, ఆది నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని కరటంపాడు గ్రామం నుంచి టిడిపి నాయకుల వార్డుమెంబర్ జ్యోతి వెంగయ్య, పఠాన్ పరీదు, పఠాన్ అల్తాఫ్, పఠాన్ సబ్జాన్, పఠాన్ జీలు, పట్నం చంద్రమౌళి, పట్నం వెంకటేశ్వర్లు, మాధవరావు, పెంచలయ్య, వారి అనుచరులు 50 మంది తెలుగుదేశం పార్టీని వీడి జెసిఎస్ కన్వీనర్ వలభనేని రాజేంద్ర ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లిలో ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. సందర్భంగా ఎంఎల్ఏ విక్రమ్‌రెడ్డి వారికీ వైసిపి కండువాలు వేసి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు బాగా నచ్చి పార్టీలో చేరినట్లు తెలియజేశారు.

జగన్ మోసపు మాటలు నమ్మొద్దు

ప్రజాశక్తి-కోవూరు: మద్యపాన నిషేధం చెప్పి ఓట్లు వేయించుకొని ఆంధ్ర ప్రజలను తీవ్రంగా మోసం చేసిన జగన్ పచ్చి మోసగా డని ఇండియా బ్లాక్ అభ్యర్థి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని ఖాజా నగర్ లో ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి, టిడిపిలు రెండు కూడా కేంద్రంలోని బిజెపికి మద్దతు పార్టీలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతులకు కార్మికులకు, ఉద్యోగులకు నష్టం కలిగించే చట్టాలు తీసుకొని వస్తే పై రెండు పార్టీలు బలపరుస్తున్నా యన్నారు. మైనార్టీల రిజర్వేషన్ రద్దు చేస్తామని కేంద్రంలో బిజెపి ప్రకటిస్తుందని, ప్రత్యేక యాక్ట్ ప్రవేశపెట్టి మైనార్టీలను అణచివేసే ప్రయత్నిస్తున్నా డన్నారు. వైసిపి, టిడిపి రెండు కూడా ప్రజా సంక్షేమ వదిలేసి వాళ్ల కుటుంబ సంక్షేమలు చూసుకుంటున్నాయన్నారు. ఈ ప్రచారంలో సిపిఎం నాయకులు చల్ల కొలుసు మల్లికార్జున, పోతంశెట్టి శ్రీనివాసులు, షేక్ జానీ బాషా, మొలతాటి శ్రీనివాసులు, విస్సా మునిస్వామి చిరమన జానకి రామయ్య, దత్త శ్రీ కోటయ్య, చెక్కా కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కోసూరు' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: సర్వేపల్లి నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న మాజీ స ర్పంచ్ కోసూరు నారాయణ గౌడ్ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల పాలనలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శిం చారు. ఈ రెండు పార్టీల పరిపాలనలో కార్పొరేట్ దిగ్గజాలు మాత్రమే మరింతగా అభివృద్ధి చెందాయని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనను గెలిపిస్తే ప్రజామోద పరిపాలన అందిస్తానని పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నారా చంద్రబాబు నాయుడు సంపదను సృష్టించి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందిస్తారని, పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తారని, ఏప్రిల్, మే, జూన్ పెన్షన్‌కు 1000 రూపాయలు కలిపి జులైలో మొత్తం 7000 రూపాయలును చంద్రబాబు నాయుడు ఇంటి వద్దనే అందిస్తారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. దొంతాలి గ్రామంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే 24 గంటలు అందుబాటులోనే ఉన్నానన్నారు. మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడే విధంగా అద్భుత రాజధాని కావాలంటే మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు.మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించాలన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారని కష్టాలు తీరాలంటే తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె శరణి పేర్కొన్నారు. 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ఆమె మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలో రాగానే మహిళల ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

ప్రచారం చేస్తున్న శరణి

కల్పిస్తామని, నెల్లూరు నగరంలో నారాయణ హయాంలో ముస్లిం మహిళల కోసం నిర్మించిన ఘోష హాస్పిటల్ పునరుద్ధరిస్తామన్నారు. నిరుపయోగంగా ఉన్న టిడ్కో ఇళ్లను మరమ్మతులు చేయించి ప్రతి పేదవాడికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతేడాది ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వారి చదువుల కోసం రూ. 15వేల రూపాయలు అందించేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగింద న్నారు .ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందించనుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించేందుకు పరిశ్రమలను తీసుకొచ్చి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.వచ్చే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు సిటీ అసెంబ్లీ అభ్యర్థి నారాయణ, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.

మార్వాడి సోదరులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని మార్వాడీ సోదరులకు తాము అండగా ఉంటామని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వైసిపి యువనేత, పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నగరంలోని 47 వ డివిజన్, చిన్న బజార్ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ, పార్టీ నేతలతో కలిసి పలు అపార్ట్మెంట్లు, షాపులకు తిరిగి వారి

ప్రచారం చేస్తున్న నేహారెడ్డి

కష్టసుఖాలు తెలుసుకున్నారు. నెల్లూరు అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని, మే 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపిగా తన తండ్రి విజయసాయి రెడ్డిని, ఎంఎల్ఎగా ఖలీల్ అహ్మద్‌ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైసిపి ప్రజాప్రతినిధుల కృషితో అపోలో బీడీ సెంటర్, అపార్ట్మెంట్స్ కు త్వరలో రహదారి నిర్మాణం కానుందని తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మీడి యాతో మాట్లాడుతూ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రచారంలో స్థానిక నేతలు దండుపాణి సురేష్, లక్ష్మి, ప్రగతి, ఇందిర, పద్మావతి, జిల్లా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మెయిల్ల గౌరి, కర్తం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి కానుక అందిస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

. ఆడపిల్ల వివాహానికి లక్ష రూపాయలు పెళ్లి కానుక చంద్రన్న అందిస్తారని, మహిళల భద్రతతో పాటు గౌరవం పెంచేలా చర్యలు చేపడతారని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. 52వ డివిజన్లోని రంగనాయకుల స్వామి ఆలయం, గొల్లవీధి,13వ డివిజన్ బాలాజీ నగర్, పాత చెప్పుల ఫ్యాక్టరీ, పలు

ప్రచారం చేస్తున్న పొంగూరు రమాదేవి

ప్రాంతాల్లో ఆమె మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి సూపర్ సిక్స్ పథకాలను వివరించి గతంలో నగరంలో నారాయణ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని సైకిల్ గుర్తుకు ఓటు వేసి వి,పి,ఆర్, నారాయణలను గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇల్లు, పెన్షన్లు, రోడ్లు,పలు సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నారాయణ నగరంలో అర్హులైన ప్రతి ఒక్కరినీ పిలిచి ఇళ్లను అందించి, ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేస్తారన్నారు.

ఆదాల కుమార్తె హిమబిందు ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 22వ డివిజన్లో రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఆయన కుమార్తె ఆదాల హిమబిందు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం అభివృద్ధి రూరల్ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యపడుతుందని ఆదాల హిమబిందు స్పష్టం చేశారు. గతేడాదికి ముందు నాలుగు సంవత్సరాలుగా

ప్రచారం చేస్తున్న ఆదాల హిమబిందు

రూరల్ నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో స్థానిక ఆయా ప్రాంతాల ప్రజలు చెప్పడం విచారకరమన్నారు. గడచిన తొమ్మిది నెలల కాలంలో రూరల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాల గురించి తాను ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో ఆయా ప్రాంతాల ప్రజలు తనకు స్వయంగా చెబుతూ నాన్న చేసిన అభివృద్ధిని గురించి సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో రూరల్ ఎంఎల్ఎగా ఆదాల ప్రభాకర్ రెడ్డిని, పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని రూరల్ ప్రజలు వారి అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రూరల్ నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి పథంలో నడిపించేందుకు అవకాశం ఉందన్నారు.

అడ్మిషన్స్ కోసం దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-కావలి

ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కావలి ముసునూరులో 2024-2025 విద్యాసంవత్సరానికి అడ్మిషన్స్ కోసం అర్హులైన గిరిజన బాలికలు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ సుజాత ఒక ప్రకటనలో కోరారు. మొత్తం 105 ఖాళీలు ఉన్నాయని, అందులో మూడవ తరగతిలో 40 సీట్లు, 65 బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నట్లుగా తెలియజేశారు. బ్యాక్ లాగ్ ఖాళీలు కేవలం ఎస్.టి విద్యార్థినులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అడ్మిషన్ కోరు విద్యార్థినులు పాఠశాలను సంప్రదించి 20.05.2024 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేరుస్తా..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: యువత భవిష్యత్తు తన లక్ష్యమని చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి...వారి తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేరుస్తానని. .మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ యువతకు భరోసా కల్పించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో..ఆయన నెల్లూరు నగరం 3వ డివిజన్..3వ మైల్.. అంబేద్కర్ నగర్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లేసి...తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

నేడు నెల్లూరుకి నారా లోకేష్ రాక

బుధవారం సాయంత్రం 4 నుంచి 6 గంటల సమయంలో నెల్లూరు నగరంలోని విఆర్‌సి మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా యువకులతో ఆయన ముఖాముఖి అవుతారన్నారు. వాళ్లతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని...ప్రభుత్వం తరపున ఏ విధంగా సహాయ సహకారాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. యువకులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-విడవలూరు: గెలుపే లక్ష్యంగా ముమ్మర ప్రచారాల్లో కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మంగళవారం విడవలూరు, ముదివర్తి ఊటుకూరు తదితర గ్రామాలలో పర్యటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అన్యాయని ప్రజల గుండెల్లో జగన్మోహన్ రెడ్డి చిరస్థా యిగా ఉన్నారని తిరిగి ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి గెలుపొందుతారని దీమా వ్యక్తం చేశారు. ముదివర్తి గ్రామంలో గ్రామ పెద్ద వైసీపీ సీనియర్ నాయకుడు కొండూరు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో అడుగడుగునా ప్రజలు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు.

ప్రచారం చేస్తున్న ప్రసన్న

ప్రచారం చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ప్రజలకు సేవచేయడానికే వచ్చా..

ప్రజాశక్తి-కోవూరు

:మీ ఓట్లతో గెలిచి మీ పై పెత్తనం చేయడానికి నేను రాజకీయాల్లోకి రాలేదు.. ఐదేళ్లకోసారి ఓట్ల కోసం వచ్చే నాయకురాలిని అంతకన్నా కాదు.. మీకు సేవ చేయడానికి వచ్చిన సేవకురాలినని కోవూరు ఎన్‌డిఎ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం, అల్లూరు పాడు, రెడ్డిపాలెం, మానేగుంట గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రశాంతి రెడ్డి మాట్లాడారు. రెడ్డిపాళెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీ గా అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తానన్నారు

ప్రవీణ్ కుమార్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి.

పి.బి.ఆర్ విశ్వోదయా ఇంజినీరింగ్ కాలేజీలో సిఎస్‌ఇ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న ఎం.ప్రవీణ్ కుమార్‌కు ఉత్తర ప్రదేశ్ కు చెందిన శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు."ఐ.ఓ.టీ.లో బ్లాక్ చైన్ ఉపయోగించి గోప్యతను కాపాడే పద్ధతుల తులనాత్మక అధ్యయనం" అనే అంశంపై తను నిర్వహించిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించినట్లు ప్రవీణ్ తెలిపారు. రాబోయే కాలంలో మన రోజువారీ కార్యక్రమాలలో ఐఓటీ ఎంతో ప్రాధాన్యత సంతరించుకోనున్న తరుణంలో తన పరిశోధన సమాజానికి గృహ, పారిశ్రామిక, వాహన రంగాలలో ఎంతో ఉపయుక్తం కాబో తున్నట్లు కాలేజీ చైర్మన్ విద్యాధర రెడ్డి ప్రవీణ్ ను అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ దత్తాత్రేయ శర్మ, పరిశోధనను పర్యవేక్షించిన డాక్టర్ స్వర్ణలత, సహ అధ్యాపకులు ఎంతగానో ప్రశంసించారు.


మేడే శుభాకాంక్షలు
May Day
చల్లనయ్య మన
సుందరయ్యకు
విప్లవ జోహార్లు
పగలనక, రాత్రనక చెమటను చిందించి
తమ కష్టంతో దేశ ఆర్థిక వ్యవస్థకు
వెన్నుదన్నుగా నిలుస్తున్న కార్మికులకు, కర్షకులకు
ప్రపంచ కార్మికుల దీక్షాదినం
మేడే శుభాకాంక్షలు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
CPI (M)
53, 54వ డివిజన్ శాఖలు మరియు ప్రజా సంఘాలు
వెంకటేశ్వరపురం, నెల్లూరు సిటీ.

మేడే
శుభాకాంక్షలు
International Worker's Day
1st May
MAY day
కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించిన రోజు..
తమ హక్కులను పోరాడి సాధించిన రోజు "మేడే"
కార్మికులకు కర్షకులకు, ప్రజలకు మేడే శుభాకాంక్షలు
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
C.P.I(M)
6, 7 వ డివిజన్ శాఖలు మరియు ప్రజాసంఘాలు, శెట్టిగుంట రోడ్డు, నెల్లూరు సిటీ.


మేడే
శుభాకాంక్షలు
1st MAY
ప్రపంచ కార్మికులారా ఏకంకండి..
పోరాడితే పోయేది ఏమీలేదు..
బానిస సంకెళ్లుతప్ప..
జయించడానికి ప్రపంచం ఉంది..
కార్మికులకు, కర్షకులకు, ప్రజలకు
మేడే శుభాకాంక్షలు
"అవిశ్రాంత పోరాట యోధుడు.. సహకార వ్యవస్థ రూపశిల్పి"
కా॥ పుచ్చలపల్లి సుందరయ్య గారి జయంతి సందర్భంగా
విప్లవ జోహార్లు...
సంతపేట టింబర్ ముఠా హమాలీ వర్కర్స్ యూనియన్
(సి.ఐ.టి.యు అనుబంధం), నెల్లూరు సిటీ.

ప్రభుత్వరంగ సంస్థలను
పరిరక్షించుకుందాం..
ప్రయివేటీకరణ విధానాలను
తిప్పికొడదాం..
పోరాడితే పోయేదేమీలేదు
బానిస సంకెళ్ళుతప్ప.
కార్మికుల కష్టానికి ఫలితం దక్కిన రోజు..
ప్రపంచ కార్మికులలో స్ఫూర్తిని
రగిలించిన రోజు..
కార్మికుల పండుగరోజు...
"మేడే"
శుభాకాంక్షలు
అసమాన కార్యదీక్షాపరుడు
కా॥ పుచ్చలపల్లి సుందరయ్య గారి
జయంతి సందర్భంగా విప్లవజోహార్లు...
CITU
సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్
CITU, నెల్లూరు నగర కమిటి

మేడే శుభాకాంక్షలు
Regd .No.10/60
The S.P.S.R Nellore District
Lorry Owners
Association
V.Chinna Reddy
President
98481 70775
P.L.Narayana
Secretary
98492 70138
Shaik Khadeer
Treasure
98487 30019
5/403, Rosireddy Buildings, Stone Housepet, Nellore-2
Phone: 0861-2322193 - Yard : 9246430553

మేడే శుభాకాంక్షలు
UTF
1974-2024
1 MAY
HAPPY
LABOUR DAY
పగలనక, రాత్రనక చెమటను చిందించి
తమ కష్టంతో దేశ ఆర్థిక వ్యవస్థకు
వెన్నుదన్నుగా నిలుస్తున్న కార్మికులకు, కర్షకులకు
ప్రపంచ కార్మికుల దీక్షాదినం
మేడే శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
నెల్లూరు జిల్లా యు.టి.ఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

భారత స్వాతంత్రోద్యమ వీరులు..
మార్క్సిస్టు ఉద్యమ నిర్మాతలు.. నిస్వార్థ ప్రజాసేవకులు...
సామ్రాజ్యవాద ప్రపంచీకరణ నశించాలి.. సోషలిజం వర్థిల్లాలి...
కార్మికులకు, కర్షకులకు, ప్రజలకు
ప్రపంచ కార్మికుల దీక్షా దినం
మేడే
శుభాకాంక్షలు
కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్‌కోడ్స్ రద్దు చేయాలి..
పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి..
హమాలీ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలి..
హమాలీలను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం రూపొందించాలి...
ది రైల్వే వ్యాగన్ లోడింగ్ అండ్
అన్‌లోడింగ్ వర్కర్స్ యూనియన్
రి.నెం: సి.538 (సి.ఐ.టి.యు అనుబంధం), పడుగుపాడు, నెల్లూరు


శుభాకాంక్షలు
ఎర్రని రక్తాన్ని చెమటగా
చిందించి..
సంపద సృష్టించే
కార్మికులారా.. కర్షకులారా..
సామ్రాజ్యవాద ప్రపంచీకరణ
దోపిడిని ఎదిరిద్దాం
రండి కదలిరండి..
పోరాడితే పోయేదేమీ లేదు
బానిస సంకెళ్ళుతప్ప...
కార్మికులకు, కర్షకులకు
మేడే
శుభాకాంక్షలు
నిర్వహణ కమిటీ
డా॥ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం
నెల్లూరు